క్లుప్తంగా

రోవాన్ విశ్వవిద్యాలయంతో ఒప్పందం



పెనమలూరు: అమెరికాకు చెందిన రోవాన్ విశ్వవిద్యాలయంతో కానూరు పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. రోవాన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డారెన్ వాగ్నర్, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. భవిష్యత్తులో విద్యార్థులు, అధ్యాపకులు సహకారం, ఉమ్మడి పరిశోధనలు, విద్యా అనుబంధాలు, తదితర కార్యకలాపాలు ఉంటాయి. ఇండో గ్లోబల్ స్టడీస్ సీఈఓ అశోక్ కల్లం, ఐజీఎస్ విజయవాడ హెడ్ టి.ప్రవల్లిక, పీవీపీ కాలేజీ అంతర్జాతీయ సంబంధాల అధిపతి డాక్టర్ జగదీష్, కో ఆర్డినేటర్ భావన పలువురు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వేషధారణలు



ఉయ్యూరు: గణతంత్ర వేడుకలు ఉయ్యూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏజీఅండ్ఎస్‌జీ కళాశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభావంతులకు ఏపీ సెక్రటేరియట్ ప్లానింగ్ విభాగం జాయింట్ డైరెక్టర్ సీతాపతిరావు, క్లబ్ అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్, జిల్లా కేబినెట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు, డైరెక్టర్ జీజేపీ వినయ్‌కుమార్ బహుమతులు అందించారు. కాటూరు జెడ్పీ పాఠశాలలో ఎన్ఆర్ఐ వీరభద్రరావు, ఆరుద్ర దంపతులు రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను, వారి స్నేహితులు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. పాఠశాలఅభివృద్ధికి కృషి చేసినవారిని సత్కరించారు.

సామాజిక సేవకు జగనన్నే స్ఫూర్తి

డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ



ఉయ్యూరు: సామాజిక సేవకు సీఎం జగనన్నే తమకు స్ఫూర్తి అని డీసీఎంఎస్ చైర్‌పర్సన్, రక్ష ఫౌండేషన్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. ఉయ్యూరు జెడ్పీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో రక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడమట సురేష్‌బాబుతోపాటు ఆమె పాల్గొన్నారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. స్నిగ్ధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని విద్యా ప్రగతికి చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అదనపు తరగతులకు అల్పాహారం పెనమలూరు నియోజకవర్గంలోఅందిస్తామన్నారు. హెచ్ఎం శ్రీనివాసరావు, పీడీ రమణ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెనమలూరు: తాడిగడపలో బాలిక అదృశ్యమైన ఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు పద్మాజానగర్‌లో ఒక అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్ కుటుంబం నివసిస్తోంది. వాచ్‌మెన్ కుమార్తె (17) ఇంటి వద్దనే ఉంటుంది. ఈ నెల 24వ తేదీన వాచ్‌మెన్ కుమార్తె ఇంటి నుంచి అదృశ్యమైంది. ఈ ప్రకారం ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కానూరు సబ్ డివిజన్‌కు అవార్డు



పెనమలూరు: కానూరు విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌కు ఉత్తమ సేవా అవార్డు వచ్చింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ విద్యుత్ శాఖలో శుక్రవారం ఏపీసీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ బి.జయభారతరావు ఉత్తమ అవార్డును డిప్యూటీ ఈఈ టెక్నికల్ ఎం.పూర్ణచంద్రరావుకు అందజేశారు. డెప్యూటీ ఈఈ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించినందుకు కానూరు సబ్‌డివిజన్ వరుసగా ఐదోసారి అవార్డును గెలుచుకుందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం, 100 శాతం బిల్లుల వసూళ్లు, ఇతర సేవలు అందించినందుకు గత 5 సంవత్సరాలుగాఅవార్డుపొందుతున్నామన్నారు. ఏఈలు, సిబ్బందికి ధన్య వాదాలు తెలిపారు.

ఆంగ్లభాషలో రాణించాలి

ఉంగుటూరు: ఆంగ్ల భాషలో రాణించాలనే లక్ష్యంతో శిఖరరూరల్ ఇంగ్లిష్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని డీవైఈవో పద్మరాణి అన్నారు. మానికొండలో ఆంగ్లభాషాభివృద్ధి పోటీల విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్పంచ్ నిమ్మకూరి స్వర్ణలత, ట్రస్ట్ అధ్యక్షుడు పరసా ఇస్మాయిల్, ఎంపీడీవో శేషగిరిరావు,ఎంఈవోవెంకటేశ్వరరావు, గోగి నేని వెంకటేశ్వరరావు, చింతయ్య పాల్గొన్నారు.



ప్రసాదంపాడులో అంగన్‌వాడీ చిన్నారులతో ఎంపీటీసీ, వార్డు సభ్యులు



కానూరులో గణతంత్ర వేడుకలో వాసవీ క్లబ్ సభ్యులు



రైతుబజార్‌లో జెండా ఎగురవేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ తోట

ముువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- ప్రభుత్వ కార్యాలయాల వద్ద వేడుకలు
- దేశభక్తి గీతాలు ఆలపించిన విద్యార్థులు



గన్నవరంలో గణతంత్ర వేడుకల్లో జడ్జీలు, న్యాయవాదులు

పెనమలూరు: పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కట్టా వెంకట శివయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. విద్యార్థులకు స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సునీతాశర్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఏవో లోయ శివశంకర్ రావు, ఎంఈవో కనకమహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారి బిజిలీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కానూరులో..

తాడిగడప మున్సిపాలిటీ పరిధి కానూరులో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. పోరంకి వాసవీ క్లబ్ నవ నిర్మాణ్ కపుల్స్ ఆధ్వర్యంలో కానూరు పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు చాక్లెట్‌లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జోన్ చైర్‌పర్సన్ వెంకట మస్తానయ్య, క్లబ్ అధ్యక్షురాలు మానస, కార్యదర్శి పెనుగొండ హారిక, ట్రెజరర్ కారంశెట్టి శైలజ, సభ్యులు పాల్గొన్నారు. కానూరు అశోక్ జిమ్‌లో మాతృహృదయ్ స్వచ్ఛంద సేవా సంఘ వ్యవస్థాపకులు తాళ్లూరి క్రిస్టినమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. అంబేడ్కర్ ఫొటోకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. సభ్యులు తాళ్లూరి అశోక్, బాడీ బిల్డింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. పోరంకిలో సీపీఎం ఆధ్వర్యంలో కార్మికనగర్-2లో నారిన వెంకట్రావు జెండా వందనం నిర్వహించారు. సీపీఎం నేతలు ఉప్పాడ త్రిమూర్తి, అన్నవరపు శ్రీనివారావు, పాతాళలక్ష్మి, ఈసం రమణమ్మ, సీహెచ్.భవాని, పలువురు పాల్గొన్నారు. మండల పరిధిలో వైఎస్సార్ సీపీ నేతలు, బీసీ సంఘాల నేతలు గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి.భార్గవి గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ శేషగిరిరావు, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కె.లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. డెప్యూటీ తహసీల్దార్ సలీమ్, సిబ్బంది పాల్గొన్నారు. నున్న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచి కాటూరి సరళ శ్రీనివాస్, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, పోలారెడ్డి చంద్రారెడ్డి పాల్గొన్నారు. పాతపాడులో సర్పంచి దేవగిరి సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పి.నైనవరం గ్రామ సచివాలయం వద్ద సర్పంచి బట్టా సోమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబాపురం గ్రామ సచివాలయం వద్ద సర్పంచి గండికోట సీతయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నున్న గ్రామంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌లో ఆల్ ఇండియా పవర్‌గ్రిడ్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయం వద్ద వేడుకలు జరిగాయి. స్టేషన్ ఇన్‌చార్జి కేఎస్ఎం. రావు, సీనియర్ జనరల్ మేనేజర్, స్టేషన్ ఇన్‌చార్జి వి.రమేష్‌బాబు, అసోసియేషన్ వ్యవస్థాపకుడు, నేషనల్ ప్రెసిడెంట్ వరప్రసాదరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గన్నవరం: గణతంత్ర దినోత్సవాలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు, రైతుబజార్‌లో జాతీయ పతాకాలను ఏఎంసీ చైర్‌పర్సన్ తోట కరుణ ఆవిష్కరించారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. తోట వెంకయ్య, సర్పంచి నిడమర్తి సౌజన్య, ఏఎంసీ కార్యదర్శి ఏ కిషోర్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దారు సీహెచ్.నరసింహారావు ఆవిష్కరించారు. కేసరపల్లిలోని బాబూజగ్జీవన్‌రామ్ కాలనీలో వేడుకల్లో సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, ఈవో మౌనిక, సంఘ నాయకులు మేడూరి పుష్పనాదం తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ బాలురోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గుడ్‌మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు జరిపారు.

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిడమానూరు, రామవరప్పాడు గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిడమానూరు పంచాయతీలో జెండా వందనం చేసి గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు సర్పంచ్ శీలం రంగారావు, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌నాథ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు నివాళులర్పించారు. ఎనికేపాడు కార్యాలయంలో సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రసాదంపాడు సచివాలయం-3లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ దూరు రత్నం, వార్డు సభ్యులు పీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ వడ్లమూడి సరోజిని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-2 చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో శేషగిరిరావు, ఈవోపీఆర్డీ అమీర్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌కోర్టు ప్రాంగణంలో..

గన్నవరం: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని సబ్ కోర్టు జడ్జి కె.జయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్‌బాబు, అదనపు జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి బీ షర్మిల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరివీధి వెంకయ్య, కార్యదర్శి జాస్తి తాతారావు, సీనియర్ న్యాయవాదులు కేవీ రమణ, అనుమోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలు, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, అగ్నిమాపక కేంద్రం, మండల పరిషత్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ గణంత్రదినోత్సవం నిర్వహించారు. బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఏపీ నాటక అకాడమీ సభ్యుడు నక్కా గాంధీ, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సుభాష్‌చంద్రబోస్, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

కంకిపాడు: గణతంత్ర దినోత్సవం మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పీఎన్‌వీ ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. వీఆర్‌ఓల సంఘం డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అనూష జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు గాయత్రీ విహార్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంకిపాడు సెయింట్ మేరీస్ విద్యార్థులు పాఠశాల నుంచి ప్రధాన సెంటరు వరకూ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను చేతపట్టి జాతీయ స్ఫూర్తిని చాటారు. ర్యాలీని జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి ప్రారంభించారు. కార్యక్రమంలో విచారణ గురువు, కరస్పాండెంట్ ఎం.సాల్మన్‌రాజు, ప్రిన్సిపాల్ సిస్టర్ చిత్రా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో గణతంత్ర వేడుకలు జరిగాయి. విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. గణతంత్ర వేడుకలను ప్రిన్సిపాల్ పద్మావతి పర్యవేక్షించారు.



పెనమలూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ సునీతాశర్మ



ఉంగుటూరు వేడుకల్లో ఎంపీపీ సరోజిని



నిడమానూరులో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సర్పంచ్ రంగారావు తదితరులు



ప్రొద్దుటూరులో రిపబ్లిక్ డే వేడుకల్లో చిన్నారులు



పెనమలూరులో గణతంత్ర వేడుకలో తహసీల్దార్ శివయ్య



గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది



కేసరపల్లిలో వేడుకల్లో సర్పంచి, ఈవో



కంకిపాడు సెయింట్ మేరీస్‌లో విద్యార్థుల ప్రదర్శన

ఎంపీడీవో బదిలీ

ఉంగుటూరు: సాధారణ అసెంబ్లి ఎన్నికల సందర్భంగా ఉంగుటూరు ఎంపీడీవో జి.శేషగిరిరావు గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో శుక్రవారం బదిలీ ఉత్తర్వులు అందుకున్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన అవసరం



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

పి.నైనవరం(విజయవాడరూరల్): అవినీతి నిర్మూలనపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని యాంటీ కరప్షన్ ఆఫ్ ఇండియా నేషనల్ విజిలెన్స్ అండ్ క్రైమ్ ఇన్‌చార్జి, ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కాశీవిశ్వనాథ్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పి.నైనవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ లంచం తీసుకోవడం ఎంత నేరమో, లంచం ఇవ్వడం కూడా అంతే నేరమని, అవినీతి చర్యలపై విద్యార్థులు అవగాహన కలిగి, వాటిని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్‌కే.రజిబ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పూర్ణచంద్రరావు, అడ్వకేట్ పవన్, మనోహర్ పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో సమగ్రత ప్రమాణం చేయించారు.

సామాజిక సేవ అలవర్చుకోవాలి



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎన్‌సీఎల్‌టీ జ్యుడీషియల్ మెంబర్ వేములపల్లి కిషోర్

హనుమాన్‌జంక్షన్ రూరల్: కార్పొరేట్ సంస్థలు వ్యాపార ధోరణితో మాత్రమే కాకుండా సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ముంబై బెంచ్ జ్యుడిషియల్ మెంబర్ వేములపల్లి కిషోర్ అన్నారు. స్థానిక నూజివీడురోడ్డులో ఏలూరు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, అయోక ఫార్మాస్యూటికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బీపీ, హిమోగ్లోబిన్, రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అధిక సంఖ్యలో రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వసుధ గ్రూప్ సీఎండీ రామకోటేశ్వరరావు, అయోక ఫార్మాస్యూటికల్స్ ఎండీ ప్రహ్లాద్ సతి, అసిస్టెంట్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో జాతీయ పతాకావిష్కరణ



పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో జాతీయ జెండా వందన కార్యక్రమం

గన్నవరం రూరల్: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం రిపబ్లిక్‌డేను ఘనంగా నిర్వహించారు. చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ భీమేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.వందన, వీరపనేనిగూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి పద్మావతి, నందిపాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల ఆవరణలలో కార్యదర్శులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. సావరగూడెంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సభ జరిగింది.

తాడిగడప మున్సిపల్ కమిషనర్ బదిలీ

నూతన కమిషనర్‌గా మల్లికార్జునరావు

పెనమలూరు: డాక్టర్ వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ డాక్టర్ ఎస్.ప్రకాశరావు బదిలీ అయ్యారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం జీఓ జారీ చేసింది. పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ నుంచి ఫారెన్ సర్వీస్ డెప్యుటేషన్‌పై ఉన్న కమిషనర్ ప్రకాశరావును మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్‌గా నరసరావుపేట డివిజన్ అడల్ట్ ఎడ్యుకేషన్ డెప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న జి.మల్లికార్జునరావును నియమించారు.

అత్తింటివారిపై కేసు

పెనమలూరు: కట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. కానూరు మురళీనగర్‌కు చెందిన సన్నాపు షణ్ముఖసంధ్య 2018 సంవత్సరం మే 9వ తేదీన గూడూరుకు చెందిన లీలాకృష్ణారెడ్డిని పెద్దల సమక్షంలో వివాహం చేసుకుంది. వివాహ సమయంలో కట్నకానుకలు ఇచ్చారు. వీరికి పాప పుట్టింది. కాగా గత కొన్నాళ్లుగా భర్త లీలాకృష్ణారెడ్డితో పాటు అత్త ధనలక్ష్మి, మామ బాబురెడ్డి, ఆడపడుచు కిన్నెర, ఆమె భర్త ధనుంజయరెడ్డి, లీలాకృష్ణ అమ్మమ్మ సరోజిని అదనపుకట్నం తీసుకురమ్మని వేధించసాగారు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

గాంధీ విగ్రహావిష్కరణ



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ దుట్టా

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రపంచానికి అహింస మార్గాన్ని బోధించిన మహనీయుడు గాంధీ అని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. స్థానిక ఏలూరురోడ్డులోని మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ప్రాంగణంలో దాత జన్యావుల సత్యనారాయణ, బేబీ సరోజిని ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని శుక్రవారం డాక్టర్ దుట్టా ఆవిష్కరించారు. నిస్వార్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత సభ్యులను ఆయన అభినందించారు. తన వంతుగా రూ.లక్ష విరాళాన్ని మానవత సంస్థకు దుట్టా ప్రకటించారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బాచారి, కల్లేపల్లి నారాయణరావు, సభ్యులు గంటా సత్యనారాయణ, పొట్లూరి శేషాచలం, నారగాని కొండలరావు పాల్గొన్నారు.